దయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించిన 'ఉగ్ర'

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి ఏరియా ఆసుపత్రిలో ఉన్న దయాలసిస్ కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం సందర్శించారు. ఇటీవల దయాలసిస్ కేంద్రంలో షార్ట్ సర్క్యూట్ వల్ల దయాలసిస్ యంత్రాలు పనిచేయక కిడ్నీ రోగులు నానా అవస్థలు పడ్డారు. ఈ క్రమంలో ఉగ్ర ఆస్పత్రి సందర్శించి కిడ్నీ రోగులతో మాట్లాడారు. దయాలసిస్ కేంద్రానికి అత్యవసర పరికరాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నట్లు వైద్య సిబ్బందికి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి, దయాలసిస్ కేంద్రానికి రెండు చొప్పున వీల్ చైర్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నంబుల వెంకటేశ్వర్లు, రెహమాన్, రిటా ఫయాజ్, రిజ్వాన్, తిరుపాలు, కిచాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

అర్బన్ హాస్పిటల్‌కు కుర్చీలు బహూకరణ

విశాలాంధ్ర-చీమకుర్తి : మాజీ పార్లమెంటు సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం చీమకుర్తి పట్టణంలోని డాక్టర్ వైయస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌కు ఏఎంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి 40 కుర్చీలను బహూకరించారు. వైవి సుబ్బారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మారం వెంకారెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే వారు మరియు హాస్పిటల్‌లో పనిచేసే సిబ్బంది కూర్చోవడానికి కుర్చీలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని 40 కుర్చీలను అందించడం జరిగిందని ప్రభుత్వ ఆసుపత్రులు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఎదగాలని, రోగులకు విస్తృతసేవలు అందించాలని అన్నారు. మీకు ఎలాంటి అవసరం ఉన్న తప్పకుండా మా తల్లి దండ్రులు మారం చిన్నపేరిరెడ్డి చిన్నమ్మ సేవా సంస్థ ద్వారా మారం వెంకారెడ్డి ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించడానికి ముందు ఉంటానన్నారు.

మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాలను రక్షించుకుందాం

- పోరాటాల ద్వారానే హక్కుల సాధన
- ఏఐటీయూసీ, సీపీఐ నాయకుల పిలుపు
- ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను సోమవారం కార్మికులు జిల్లా వ్యాపితంగా ఘనంగా నిర్వహించారు. అన్ని కార్మిక వాడలలో, పారిశ్రామిక వాడలలో, పేదలనివేశిత ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలోని ప్రధాన వీధులలో మేడే జెండాలను ఎగురవేశారు. కార్మికులు ఒకరికోకరు మేడే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అన్ని ప్రాంతాలలో సభలు, సమావేశాలు నిర్వహించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారమార్గాలు, రానున్న కాలంలో చేపట్టాల్సిన ఉద్యమాల గురించి చర్చించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలు ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప, మేడే వర్ధిల్లాలి వంటి నినాదాలుతో మారిమోగింది.

-విశాలాంధ్ర, ఒంగోలు :

సీపీఐ జిల్లా కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంఎల్ నారాయణ

అద్దంకి బస్టాండ్ సెంటర్ నుండి ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

ఒంగోలులో...

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ ఎగురవేశారు. అనంతరం అద్దంకి బస్టాండ్ సెంటర్లో గల ఒంగోలు ముఠా కార్మికుల యూనియన్ కార్యాలయం వద్ద ఏఐటియుసి జెండాను హమాలి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందుకూరి సుభాన్ నాయుడు ఎగురవేగా, సిపిఐ జెండాను సిపిఐ జిల్లా నాయకులు ఎస్ డి సర్దార్ ఎగురవేశారు. అనంతరం స్థానిక ఆర్టిక బస్టాండ్ సెంటర్ నుండి ఒంగోలు నగరంలో కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పాత కూరగాయల మార్కెట్ సెంటర్, మస్తాన్ దర్గా సెంటర్, ట్రంకు రోడ్డు మీదుగా, చర్చి సెంటర్, పోస్ట్ ఆఫీస్ సెంటర్, సిపిఐ జిల్లా కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, ఏనుగు చెట్టు,గాంధీ రోడ్ మీదుగా సెంటర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ దేశంలో బిజెపి పాలనలో కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను, హక్కులను కోల్పోతున్నారన్నారు. పోరాడి సాధించుకున్న 44 చట్టాలను ఈపాటికి 4 కోడ్ లు గా కేంద్ర ప్రభుత్వం మార్చి కార్మికుల చట్టాలను తుంగలో తొక్కిందన్నారు. దీంతో కార్మికులు యూనియన్ ను ఏర్పాటు చేసుకుని హక్కును కోల్పోయారు అన్నారు. అంతేకాకుండా ఎనిమిది గంటల పని విధానాన్ని కోల్పోయి 12పనిని చేయాల్సిన పరిస్థితులు నేడు నెలకొన్నాయన్నారు. ఈపాటికి కొన్ని రాష్ట్రాలలో ఈ విధానం అమలవుతుందన్నారు. పోరాటాల ద్వారానే కార్మికులు తమ హక్కులను చట్టాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్మికుల పోరాటాలకు సిపిఐ ఎల్లవేళలా అండ దండగ నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పివిఆర్ చౌదరి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఈపాటికి బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, రైల్వే, పోర్టులు, విమానా శ్రయాలు, పరిశ్రమలో ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఉవ్విలురుతుందన్నారు. 32 మంది బలిదానంతో సాధించుకున్న విశాఖ ఉక్కును బిజెపి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఉక్కు పరిశ్రమలు పనిచేసే వందలాది కార్మికులు గత రెండు సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉన్నారన్నారు. వారికి మద్దతుగా దేశంలోని అన్ని కేంద్ర కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, ప్రజలు నిలిచారన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం కార్మికుల, ప్రజల మనోభావాలకు విరుద్ధంగా పాలన సాగిస్తున్నారన్నారు. మోడీ ప్రభుత్వం అదానీ,అంబానీ లకు దేశంలోని సంపదను దోచిపెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. పార్లమెంటులో అదాని అవినీతి ఆస్తులపై పార్లమెంటరీ కమిటీ వేయాలని ప్రతిపక్షాలు పట్టు పట్టిన ప్రధాని మోడీ మౌనంగా ఉంటూ అదాని అవినీతి సంపదకు అండగా నిలిచారన్నారు. మోడీ బాటలోని రాష్ట్రంలోని జగన్ పాలన సాగిస్తున్నారు. పాదయాత్ర సందర్భంగా కార్మికులకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు, అంగన్వాడీలకు, మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు, హమాలీలకు, భవన నిర్మాణ కార్మికులకు, అసంఘటిత రంగ కార్మికులకు, ఆటో కార్మికులకు, ఆశా వర్కర్లకు, మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీ ఒకటి నెరవేర్చలేదన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జెండాను స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్ వద్ద, డి మార్ట్ సెంటర్ వద్ద, బాపూజీ కాంప్లెక్స్ వాచ్మెన్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పివిఆర్ చౌదరి జెండాను ఆవిష్కరించారు. రిమ్స్ హాస్పిటల్ వద్ద, పాత కూరగాయల మార్కెట్ సెంటర్లలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ డి సర్దార్, జకరయ్య హాస్పిటల్ సెంటర్‌లో డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఆర్టీసీ డిపో వద్ద, ఎంఎస్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ వద్ద, కొత్త మార్కెట్ సెంటర్లో ఏఐటీయూసీ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, త్రోవగుంట వద్ద సిపిఐ నాయకులు చిటితోటి రామ్మూర్తి, బేవరేజెస్ హమాలీ ఫెడరేషన్ జెండాను ఒంగోలు నగర పరిధిలోని పేర్నమిట్ట వద్ద ఏఐటీయూసీ ఒంగోలు నగర అధ్యక్షులు కే అంజయ్య, మునిసిపల్ కార్యాలయం వద్ద కత్తి లక్ష్మయ్య ఏఐటీయూసీ జెండాను ఎవరు వీటితోపాటుగా ఒంగోలులోని పలు ప్రాంతాలలో ఏఐటియుసి, సిపిఐ జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, ఏఐటీయూసీ నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, బోడపాటి సుబ్బారావు, పి నరసింహారావు, పిడిపి ఎఫ్ బ్యాంక్ చైర్మన్ పోతినేని వెంకటేశ్వర్లు, ఉప్పుగుండూరు వీరాంజనేయులు, అనపర్తి దానియల్, ఎస్.కె రసూల్, ఎద్దు రమేష్, గరికపూడి సుధాకర్,, ఆర్టీసీ నాయకులు బెజవాడ రవి, మాధవరావు, కే నాగేశ్వరరావు, మెడికల్ రంగం నాయకులు బొప్పరావు చిన్నరాయుడు, రామారావు, సుందర రావు, కల్లూరి లక్ష్మయ్య, పాటిబండ్ల సిద్దయ్య, ఆర్టిసి పోర్టర్ నాయకులు చెన్నకేశవులు, గంగయ్య , లోకేష్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో

సీపీఎం, సీఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సీపీఎం జెండానే ఆపార్టీ రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య ఆవిష్కరించారు. అలాగే సీఐటియు ఆధ్వర్యంలో ఒంగోలులోని పలు ప్రాంతాలలో సీఐటియు జెండాలను ఆవిష్కరించారు. స్థానిక బైపాస్ రోడ్డు సెంటర్‌లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు పూనాటి ఆంజనేయులు, సీఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసరావు, దామా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఎంఎల్ ఆధ్వర్యంలో...

స్థానిక ఈమనిపాలెంలోని సి.పి.ఐ.(ఎం.ఎల్) కార్యాలయం తరిమెల నాగిరెడ్డి భవన్ వద్ద జరిగిన మేడే సభలో సి.పి.ఐ.(ఎం.ఎల్) జిల్లా నాయకులు కామ్రేడ్ కత్తి పేరయ్య అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడి నెత్తిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రెండున్నర లక్షల రూపాయల అప్పును రుద్దాయని, ప్రజలపై మోయలేని పన్నుల భారం మోపుతూ, కార్పోరేట్లకు పన్ను రాయితీలు రుణ మాఫీలు చేస్తున్నారనీ, దేశాన్ని అప్పులకుప్పగా మార్చిన ఈ పరాధీన విధానాల మీద పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. సి.పి.ఐ.(ఎం.ఎల్)జిల్లా కార్యదర్శి కామ్రేడ్ డి.వి.ఎన్.స్వామి మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక హక్కులను రద్దు చేస్తూ 44 కార్మిక చట్టాల స్థానంలో కేంద్రం తెస్తున్న 4 లేబర్ కోడ్ లను త్రిప్పికొట్టాలని అన్నారు. అనంతరం సి.పి.ఐ.(ఎం.ఎల్)జిల్లా నాయకులు కామ్రేడ్ ఎం.ఎస్.సాయి, జనసాహితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి.వి. కృష్ణయ్య, ప్రజాతంత్ర మేధావుల వేదిక సి.పి.ఐ.(ఎం.ఎల్)-ప్రకాశం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ ఆధ్వర్యంలో

కార్మిక దీక్ష దినం మేడే సందర్భంగా ఒంగోలులోనే చర్చి సెంటర్లో బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ ఆధ్వర్యంలో పీడిత ప్రజల పక్షపాతి అయిన ఎర్రజెండాను రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి బి సుబ్బారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రటి రక్తం చిందించి ఎర్రజెండా సృష్టించి హక్కులన్నీ పోరాటం ద్వారా దక్కుతాయని సాటిన రోజు మేడే అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల హక్కులను కాలరాస్తుందని దేశ సహజ సంపదలను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పితోందని అన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా లేబర్ కోట్లకు వ్యతిరేకంగా కొత్త కార్మిక చట్టం రద్దు కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పిన్నికి శ్రీను,మిరియం అంజిబాబు, చిక్కాల కిరణ్, తోరటి ఆనంద్, శ్రీహరి, మహిళా నాయకులు క్రాంతి పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో

ప్రపంచ కార్మిక దీక్ష దినం మేడే సందర్భంగా ఒంగోలు లోని కలెక్టర్ కార్యాలయం ఎదుట మంచి పుస్తకం షాపు దగ్గర ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ రావు మాట్లాడుతూ 135 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో హే మార్కెట్ కార్మికులు ఎనిమిది గంటల పని దినం కోసం తమ హక్కుల కోసం పోరాడి రక్త దర్పణ గావించి ఎర్రజెండా సృష్టించిన రోజు మేడే అన్నారు. మేడే అమరవీరుల స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం ఉద్యమించి అనేక హక్కులను సాధించుకున్నదని అన్నారు. కార్మిక వర్గం సాధించుకున్న హక్కులను నేటి పాలకవర్గాలు హరించి వేస్తున్నాయని కార్మిక వర్గాన్ని బానిసలుగా మారుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు నాయకులు పిన్నిక శ్రీను దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు కరువది సుబ్బారావు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ సభ్యులు ధరణికోట లక్ష్మీనారాయణ బహుజన నాయకులు అంజిబాబు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చిక్కాల కిరణ్ కుమార్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తోరటి ఆనంద్ ఏపీటీఎఫ్ మాజీ నాయకులు పీ వి సుబ్బారావు విశ్వ మానవ సంక్షేమ సంఘం నాయకులు కొటారి జనార్ధన్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాతూరి శ్రీను ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి విప్లవ కమ్యూనిస్టు నాయకులు మధు ప్రజాస్వామ్యవాది జగన్ ఓపిడిఆర్ నాయకులు ఏసుదాస్ కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు అంకయ్య తదితర సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మేడే కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ ఆధ్వర్యంలో

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టిసి రిటైర్డ్ యూనియన్ కార్యాలయం నందు కార్మిక సంఘ నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు మేడే ఉత్సవాలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా కార్మికులందరూ ఐక్యంగా పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి రావలసిన సౌలభ్యాలను మరియు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలని కోరినట్లు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి నేడు పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా ప్రజలందరకు మే డే శుభాకాంక్షలు తెలిపినారు.

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో

కార్మికుల హక్కులను కబలిస్తున్న ఫాసిస్ట్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడుదాం ప్రపంచ కార్మిక దీక్షా దినోత్సవం సందర్భంగా ఒంగోలులో జరిగిన జండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో లిసిపిఐ(ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు కార్మికవర్గానికి పిలుపునిచ్చారులి. మొదటగా ఒంగోలులోని శర్మ కాలేజ్ వద్ద గల పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసి అనంతరం మంగమూరు రోడ్డు మరిచెట్ల కాలనీ జంక్షన్ వద్ద జండా విష్కరణ, మర్రిచెట్ల కాలనీలో గల మస్తాన్ ఖాన్ గారి గ్రంథాలయం వద్ద, అనంతరం రామ్ నగర్ ఒకటో లైన్ వద్ద గల మోటార్ అండ్ చక్కరక్ష వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ చేసి, ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఏర్పాటు చేసిన వినూత్న ప్రదర్శనలో పాల్గొని మాట్లాడారు. కామ్రేడ్ చిట్టి పార్టీ వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పగతి శీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మ, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు జాలన్న, అంజయ్య, పివైఎల్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్, ఐఎఫ్‌టియు నాయకులు రంగారావు, తిరుమలరావు, దారా సుబ్బారావు, సిహెచ్ శ్యాం, మోజెస్, అమ్మాజీ తదితరులు పాల్గున్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో 'మే డే 'వేడుకలు'

ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు మేకల చిన్న తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు (1-5-2023) జిల్లా వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం లో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నగర మేయర్ గంగాడ సుజాత,ఓడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి హాజరు అయ్యి జెండా ఆవిష్కరణ చేశారు. తరువాత వైస్సార్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించిన అనంతరం మీడియా తో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో మేకల చిన్న తిరుపతి యాదవ్ జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు, నగర మేయర్ గంగాడ సుజాత, ఓడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి, పుచ్చ కాయలగోవర్ధన్ నగర వైసీపీ నగర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు, వల్లెపు మురళి, గోలి తిరుపతి రావు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు,సుభాషిణి టైలర్ కార్పొరేషన్ చైర్మన్, బొట్ల సుబ్బారావు రాష్ట్ర కల్చరల్ వింగ్ జోనల్ ఇంచార్జి, క్రాంతికుమార్, దుంప చెంచు రెడ్డి ఎస్ఎన్ పాడు మండల అధ్యక్షులు, దుంప యలమంద రెడ్డి ఎస్ఎన్‌పాడు నాయకులు, ఇనగంటి పిచ్చి రెడ్డి మద్దిపాడు మాజీ గోపి రెడ్డి గోపాల్ రెడ్డి 44వ డివిజన్ కార్పొరేటర్, జిల్లా ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వీర స్వామి రెడ్డి, జాజుల కృష్ణ జిల్లా ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, గంధం శ్యాముల్, కొమ్ము శ్యాముల్, వీర బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జెండా ఎత్తిన రిక్షా కార్మికుడు

సీపీఎం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

సీపీఐ ఎంఎల్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

దుర్మార్గమైన పాలనను అంతమొందించాలి : ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : సీఎం జగన్ మోహన్‌రెడ్డి దుర్మార్గమైన పాలనను అంతమొందించేందుకు ప్రజలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనాసుర అవినీతి నేర రాక్షసుడు పేరుతో సీఎం జగన్ పది తలల భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేసి జగన్ అవినీతి నేర సామ్రాజ్యానికి సంబంధించిన వివరాలను ఒక్కొక్కటి వివరిస్తూ...బొమ్మ తలలను ఒక్కొక్కటి కత్తితో తొలగిస్తూ మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ సొంత బాబాయిని కిరాతకంగా చంపించిన క్రూరుడు జగన్మోహన్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తి ప్రజలను కూడా ఏమైనా చేయగలడని ఆరోపించారు. నాలుగేళ్ల జగన్ అరాచక, అవినీతి, నేరపూరిత పాలన అంతమొందించేందుకు ప్రజల్లో విస్తృతంగా చైతన్యం తీసుకురావలసిన అవసరం ఉందన్నారు. మళ్లీ రాష్ట్రానికి చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందడంతో పాటు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.

జగన్నాసురుడ్ని..వైసీపీ కార్యకర్తలే నమ్మడం లేదు

- ఒంగోలు నియోజకవర్గ టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : టీడీపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు,ఒంగోలు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ సూచన మేరకు ఒంగోలు నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నందు జగనాసుర అవినీతి, నేరచరిత్ర పై లిజగన్ పది తలలులి తో ఉన్న బొమ్మను చూపుతూ, జగనాసుర అవినీతి, నేరచరిత్రలోని ఒక్కొక్క అంశాన్ని చదువుతూ, ఒక్కొక్క తల చించుతూ ప్రజలకు టీడీపీ నాయకులు వివరించడం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో అవినీతి అక్రమాలు దౌర్జన్యాలు, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, ఇలా ఎన్నో అరాచకాలతో రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారన్నారు. ఈ జగనాసుర రాక్షసపాలనకు అడ్డుకట్ట వేయడానికి సమయం ఆసన్నమైందన్నారు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురవుతున్నారు. 1 వన్ ముద్దాయిగా జగన్ రెడ్డి చరిత్రకు ఎక్కిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో జగన్ రెడ్డి పాలనపై ఎండగట్టేందుకు టిడిపి అధినాయకుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ముందుకు వచ్చామన్నారు. ఈరోజు రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారని ఒక్క ఛాన్స్ తో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్ రెడ్డిని భూస్థాపితం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొఠారి నాగేశ్వరావు,కామేపల్లి శ్రీనివాసరావు, రావుల పద్మజ, షైక్ కపిల్ బాషా, బండారు మదన్, చుండి శ్యాము, ఎద్దు శశికాంత్ భూషణ్, ఆర్ల వెంకట రత్నం, నిడమానూరి పావని, పసుపులేటి సునీతా, నల్లమోతు గంగాధర్,షేక్ హాజీమునిషా,పెద్దిశెట్టి వరలక్ష్మి,టి. అనంతమ్మ,పసుమర్తి హఘయ్యరాజు, బోడేపూడి శివ ప్రసాద్,వర్ధ్ వర్త్,నాపూరి కుమార్ పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులపై సత్వర న్యాయం చేయాలి

జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కారించుటకు ఎస్పీ మల్లికగర్గ్ జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ బాధలు, సమస్యలను వ్రాత పూర్వకంగా స్వేచ్ఛగా జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. ఎస్పీ ఫిర్యాదుదారుల అర్జీలను స్వయంగా స్వీకరించి, వారి ఫిర్యాదులను సమగ్రంగా అడిగి తీసుకొని, ఆయా ఫిర్యాదులను చట్టపరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు. అందిన స్పందన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఎస్పీ ఫోన్ ద్వారా మాట్లాడి, ఆయా ఫిర్యాదులపై చట్ట ప్రకారం త్వరితగతిన విచారణ జరిపి భాదితులకు సత్వర న్యాయం అందించాలని, స్పందన ఫిర్యాదులపై అలసత్వం వహించవద్దని పోలీస్ అధికారులను ఎస్పీఆదేశించారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఇలా ఉన్నాయి. తనకు ఎండోమెంట్లో డిపార్ట్మెంట్లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి మార్కాపురానికి చెందిన సిహెచ్ అఖిల్ కుమార్ అనే వ్యక్తి తన వద్ద నుండి పలు ధపాలుగా 3 లక్షల రూపాయలు డబ్బులు తీసుకొని నకిలీ జాయినింగ్ ఆర్డర్స్‌ను ఇచ్చి మోసం చేసాడని, డబ్బులు అడుగు తుంటే ఇవ్వటం లేదని కొనకనమిట్ల మండలానికి చెందిన రాజశేఖర్ అనే వ్యక్తి ఫిర్యాదు. రిజిస్ట్రేషన్ పొలమని తనను నమ్మించి డూప్లికేట్ పత్రాలను చూపించి కృష్ణాజిల్లా, నూజివీడు మండలానికి చెందిన శివ వెంకట రంగారావు అనే వ్యక్తి తన వద్ద నుండి విడుదలవారీగా 10 లక్షల రూపాయలు తీసుకొని అగ్రిమెంటు చేయమంటే చెయ్యకుండా కాలయాపన చేస్తున్నాడని, ఆ తర్వాత ఆ పొలం గురించి విచారించగా అది అసైన్డ్ పొలమని గ్రహించి తన డబ్బులు తనకు ఇవ్వమంటే ఇవ్వకుండా మోసం చేసాడని, తనకు న్యాయం చెయ్యాలని వెలిగండ్ల మండలానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు.

ఓలా ఎలక్ట్రికల్ డీ2సీ అనుభవ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక బైపాస్ రోడ్డులోని శివాజీనగర్‌లో ఓలా ఎలక్ట్రికల్ డి2సీ అనుభవ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించింది. ఈ అనుభవ కేంద్రంలో ఓలా ఎలక్ట్రిక్ ఎస్,ఎస్-1 ప్రొడెక్టులు కష్టమర్లుకు అందుబాటులో ఉంచారు. కష్టమర్లు ఈ వాహనాలను టెస్ట్ డ్రైవ్ చేయటం ద్వారా అఉభవాన్ని ఆశ్వాదించవచ్చు. అలాగే ఓలా యాప్ ద్వారా వాహనాలను బుక్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ యాప్‌లో కష్టమర్ల ఆర్థిక స్థోమత ను బట్టి వాహానాలను ఎంచుకునే అవకాశం వున్నట్లు తెలిపారు. అంతే కాకుండా వాహనాల సర్వీసింగ్‌ను కూడా కష్టమర్లుకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఓలా ఆరురకాల వాహనాలను ఇటీవల కాలంలో విడుదల చేసిందన్నారు. ఓలా ఎస్-1 శ్రేణిలోని ప్రతి వేరియంట్,అత్యాధునిక టెక్నాలజీ, సాటిలేని పనితీరుతో జతకలిపి చక్కని పనితీరుతో కూడిన డిజైన్‌లను కలిగివున్నాయన్నారు.

మేడే జెండాను ఆవిష్కరించిన మద్దిశెట్టి

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరు, తూర్పు గంగవరం గ్రామాలలో సోమవారం కార్మిక దినోత్సవం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ అనుబంధ సంస్థగా ఉన్న తూర్పు గంగవరం మోటార్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తాళ్లూరు మండల వైసిపి ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర పాల్గొని మేడే జెండాను ఆవిష్కరించి, జండా ఊపి మేడే సందర్భంగా ర్యాలీని ప్రారంభించారు. తదనంతరం కేక్ కట్ చేసి కార్మిక సోదరులకు స్వీట్లు పంపిణీ చేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు. జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ చాట్ల నాగమణి ఇమ్మానుయేలు, సర్పంచులు పి సుమలత శ్రీకాంత్‌రెడ్డి, ఎస్కే కాలేషా వలి, సిహెచ్ సుబ్బారావు, గ్రామ వైసిపి నాయకులు గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి (చందన) పాల్గొన్నారు.

కనిగిరిలో వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండల పరిషత్ కార్యాలయంలో జడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం ఆధ్వర్యంలో సోమవారం వైసిపి రాష్ట్ర నాయకులు, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి సుబ్బారెడ్డి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కంటీ శ్రీనివాసులురెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు శ్రీహరిరెడ్డి, వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్ భాషా షహనాజ్ దంపతుల ఆధ్వర్యంలో ప్రవాస భారతీయురాలు కొగంటి కళ్యాణి ఆర్థిక సహకారంతో ఒంగోలు కర్నూలు రోడ్డు ఫ్లై ఓవర్ బ్రిడ్జి క్రింద మేడే మజ్జిగ చలివేంద్రాన్ని ట్రస్ట్ చైర్ పర్సన్ సయ్యద్ షహనాజ్ కూతురు మహి దయ చిట్టి చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది. ట్రస్ట్ గౌరవ సభ్యులు మండవ సుబ్బారావు మాట్లాడుతూ నెలరోజులపాటు సూర్యశ్రీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎండాకాలం ప్రజల దాహార్తి తీర్చడానికి మంచి చిక్కటి మజ్జిగ ఏర్పాటు చేసామని తెలిపారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళసుబ్బారావు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలు పైగా సూర్యశ్రీ ట్రస్ట్ ఇబ్బంది పడుతున్న పేదలకు ఆర్థికంగా ఆదుకుంటుందని ఈ మేడే రోజు ఎండలో ఇబ్బంది పడుతున్న ప్రజలు పాదా చారులకు దాహార్తి తీర్చడానికి చల్లని మజ్జిగ చలివేంద్ర ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్య క్రమంలో బొద్దుపాటి వెంకట్ మేడికొండ సుబ్బారావు పాల్గొన్నారు.

యోగా శిక్షణ తరగతులకు దుస్తులు బహూకరణ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండల ఎం.పీ.పీ. గుమ్మ పద్మజ, భర్త యల్లేష్ వారి కుమారుని జ్ఞాపకార్థముగా వేసవిలో యోగా శిక్షణ పొందుతున్న 30 మందికి యోగా దుస్తులు ను సోమవారం బహూకరించారు. ఈ సందర్భంగా దుస్తులను బహుకరిస్తూ యోగా శిక్షణ తరగతులను ప్రారంభించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాసులు షేక్. అబ్దుల్ సలాం తెలియజేశారు. శిక్షణ తరగతులు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మే నెల 1వ తేదీ నుండి జూన్ నెల 3వ తేదీ వరకు చిన్న వయసు నుండి పెద్ద వయస్సు ఉన్నవారు కూడా పాల్గొనవచ్చని యోగ మాస్టర్స్ ఏ.మహేశ్వర్ రెడ్డి ఆర్.ప్రవీణ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్. సుబ్రహ్మణ్యం, పి రామా నాయక్ తెలియజేశారు.

రీసర్వేలో తేడాలు వస్తే సహించేది లేదు

విశాలాంధ్ర-ముండ్లమూరు : భూముల రీ సర్వేలో భాగంగా పెండింగ్‌లో ఉన్న భూముల పరిష్కారంలో తేడాలు వస్తే సహించేది లేదని తహసిల్దార్ మహమ్మద్ సయీమ్ అహ్మద్ తెలిపారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో భూముల రీసర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 12 గ్రామాల్లో డ్రోన్ కెమెరా ద్వారా తీసిన భూముల ఛాయ చిత్రాలు వచ్చాయని, వాటి ద్వారా భూముల వివరాలు తెలుసుకొని రెండు సమానంగా ఉంటేనే వారికి తెలియజేసి సమస్యను పరిష్కరించాలన్నారు. అలా లేనియెడల ఆ సమాచారాన్ని అధికారులకు తెలియ జేయాలన్నారు. భూముల సమస్య తీవ్రంగా ఉన్నట్లయితే పెండింగ్లో పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జి పుల్లారెడ్డి, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ టి రవికాంత్, సీనియర్ అసిస్టెంట్ పోగుల శేషగిరిరావు, మండల సర్వేయర్ శివ ప్రసాద్, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం మే 'డే' వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర నాయకులు అందె నాసరయ్య, జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాశింల ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో కార్మిక జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. స్థానిక పూల సుబ్బయ్య కాలనీ, పాత బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, ఎల్ఐసి ఆఫీస్ ఏరియా, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఏరియా, పాత కూరగాయల మార్కెట్ సెంటర్, ఆర్టిసి డిపో ఏరియాలలో కార్మిక జెండాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అందె మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా కార్మికులు తమ హక్కుల కోసం జరిపిన పోరాటంలో భాగంగా చికాగో నగరంలో రక్తాన్ని చిందించి రోజుకు 8 గంటల పరిధినాన్ని సాధించుకున్న సందర్భంగా మే 'డే' ను పండుగగా చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన గుర్తు చేశారు. జిల్లా ఏఐటీయూసీ సెక్రెటరీ ఎస్కే కాసిం మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా మోడీ హయాంలో కార్మిక రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ హక్కులను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున రాజీలేని పోరాటాలను చేపట్టాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెక్రటరీ డి.సోమయ్య, పట్టణ సిపిఐ కార్యదర్శి చిత్తారి పెద్దన్న నాయకులు ఎం వెంకయ్య, సిఐటియు సెక్రటరీ డికెఎం రఫీ, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వై.వెంకటరెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ.వీరారెడ్డి, సీనియర్ నాయకులు శ్రీరాములు, పట్టణ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎస్ కె యూసుఫ్ అలీ, బిసి సంఘం నాయకులు నల్లబోతుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గాలు ఏకం అవ్వాలి

- చెన్నుబోయిన గురుమూర్తి, మండల కార్యదర్శి

విశాలాంధ్ర-దొనకొండ: 1886వ సంవత్సరం మే 1వ తేదిన 8 గంటల పని దినాల కొరకు జరిగిన పోరాట ఫలితంగా కార్మికులు విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రపంచ కార్మిక దినోత్సవం రూపొంది ప్రపంచ నలుదిశలా వ్యాపించిందని సీపీఐ మండల కార్యదర్శి చెన్నుబోయిన గురుమూర్తి పేర్కొన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో దొనకొండ శాఖ కార్యదర్శి బెజవాడ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్మిక దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఏఐటీయుసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ కార్మిక సంఘాలు అందరూ ఐక్యమై సమస్యలపై పోరాడుదామని పిలుపునిచ్చారు. అనంతరం గురుమూర్తిని పూలమాల, శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దొనకొండ శాఖ కార్యదర్శి బెజవాడ ప్రభాకర్, సహాయ కార్యదర్శి గూడూరి రత్నం, రుద్రసముద్రం కార్యదర్శులు బచ్చలకూరి మరియదాసు, బచ్చలకూరి యేసులు, సాల్మన్, వెంకటేశ్వర్లు, ప్రమీల, కోటేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెంలో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సీపీఐ కార్యాలయం ముందు సీపీఐ జెండాను సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవేండ్ల శ్రీనివాస్ ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవేండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. కార్మిక, కర్షక, వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, ఏఐటీయూసీ నాయకులు ఆవుల యోగయ్య, ఆటో వర్కర్స్, ముఠా, పారిశుధ్య, భవన నిర్మాణ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువులో సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో ఏఐటీయూసీ పతాకాన్ని మండల ఏఐటీయూసీ నాయకులు కనకరత్నాచారి ఆవిష్కరించారు. సిపిఐ సహాయ కార్యదర్శి గుంటూరు శ్రీనివాసాచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జీవి గురునాథం మాట్లాడుతూ అనేకమంది అమరవీరుల ప్రాణాల బలిదానం పనిగంటలు సాధించుకున్న దినం మే డే అని అన్నారు. ప్రపంచ కార్మికుల ఐక్యత కోసం ప్రతి ఒక్కరు ఐక్యతతో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక, కర్షక, వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.వేడుకల్లో ఆటో వర్కర్స్, ముఠా,పారిశుధ్య, భవన నిర్మాణ యూనియన్ నాయకులు, సిపిఎం ఆధ్వర్యంలో సీఐటీయూ జెండాను ఆ పార్టీ నాయకులు బొజ్జా. వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. పలువురు కార్మికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలో సీపీఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కొనకనిమిట్లలోని గుజ్జుల ఎల మందారెడ్డి పార్క్ వద్ద భవనం వద్ద సిపిఐ జెండాను మండల సిపిఐ కార్యదర్శి కే.కోటేశ్వరరావు ఆవిష్కరించారు. పుట్ల పుట్లూరువారిపల్లి ఎర్రగడ్డ కాలనీలో సిపిఐ నాయకులు సిగ్న వెంకటేశ్వర్లు సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి మేడే వర్ధిల్లాలి అంటూ పెద్దనాధాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పీవీ కొండయ్య సిహెచ్ పెద్ద సిద్దయ్య సిగినమ్ శీను సిగినం చైతన్య నాసర్ ఇట్లా అన్నపూర్ణమ్మ భానూరు మాలకొండయ్య నాగరాజు పౌలు సిపిఎం నాయకులు ఏ శ్రీను తదితరులు పాల్గొన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మే డే సందర్భంగా కొనకనమిట్లలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో సిపిఎం జెండాను సిపిఎం నాయకులు బాల నరసయ్య ఆవిష్కరించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి మేడే వర్ధిల్లాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నాయకులు ఏ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-సింగరాయకొండ : కేంద్రంలో మోదీ ఫాసిస్ట్ ప్రభుత్వం కార్మికుల హక్కులు కాలరాసి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిన భవన నిర్మాణ కార్మికుల బోర్డును పునరుద్ధరించి, సంక్షేమ పథకాల అమలు చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఆర్. మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మేడే సందర్భంగా సింగరాయకొండ మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ సెంటర్‌లో కామ్రేడ్ దేవినేని మల్లికార్జున్, బాలిరెడ్డిల స్థూపం వద్ద, పాత సింగరాయకొండ పంచాయితీలోని బాలిరెడ్డి నగర్, గుజ్జుల యలమందారెడ్డి నగర్‌లలో అఖిల భారత రైతు కూలి సంఘం, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో మేడే జెండాలు ఆవిష్కరణ జరిగింది, సింగరాయకొండ మార్కెట్ సెంటర్లు ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కామ్రేడ్ డొక్కా కోటేశ్వరరావు, మల్లికార్జున్ బాలిరెడ్డిలో స్తూపం సెంటర్‌లో సైకం సుబ్బారావు, బాలిరెడ్డి నగర్‌లో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కె నాంచార్లు మే డే జెండాలు ఆవిష్కరణ చేశారు.

కార్మికులకు అల్పాహారం

విశాలాంధ్ర-కనిగిరి :

మే డే సందర్భంగా సోమవారం మదర్ సేవా సమితి సభ్యులు కార్మికులకు గార్లపేట బస్ స్టాండ్‌లో అల్పాహారం అందించారు. అల్పాహారానికి ఆర్థిక సాయం చేసిన సంస్థ సభ్యులైన కోటిరెడ్డి, షేక్ హుస్సేన్ బాషాలను మదర్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు సయ్యేద్ యాసిన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై రవీంద్రబాబు, మదర్ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శిలు షేక్ నాయబ్ రసూల్, పసుపులేటి అరుణోధర్ అభినందించారు. మదర్ సేవ సమితి ఉపాధ్యక్షులు ఆర్.ఎం.పి డాక్టర్ పచ్చవ వెంకట చంద్రశేఖర్, ఎల్ఐసి చెరుకూరి వెంకటనారాయణ, ఆర్ఎంపి డాక్టర్ ద్రోణాదుల చెంచులు, కనిగిరి నియోజకవర్గం బీసీ సంఘ నాయకులు కేతన బోయిన పెద్దన్న, కనిగిరి బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు, బేరి భాస్కర్ రెడ్డి, వాగిచర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఏఎంసి డైరెక్టర్ బొట్టు శీను, చెరుకూరి కాశయ్య, కె శీను వాటర్ ప్లాంట్ రామయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి మండలం ఏరువారిపల్లి, ఆసీస్‌పురం కామ్రేడ్ ఏరువా మహానందరెడ్డి స్తూపం వద్ద సిపిఐ నాయకులు మేడే సందర్భంగా సోమవారం సిపిఐ జెండాను ఆవిష్కరించారు. కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరువారిపల్లి శాఖ కార్యదర్శి ఖాసింవలి, సీనియర్ నాయకులు జడ బాలకోటయ్య, వై. ప్రభాకర్ పుల్లయ్య, వెలుగొండయ్య, మాలకొండయ్య, జీ తిరుపాలు తదిరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడేను వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సానిక సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఎగురావేసి, అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి దేవేండ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికులకు బానిస సంకెళ్ల నుండి విముక్తి కోసం జరిపిన పోరాటాల్లో ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే మేడే పర్వదినం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కార్యదర్శి విశ్వరూప ఆచారి, త్రిపురాంతకం సిపిఐ పార్టీ కార్యదర్శి బాణాలరామయ్య,, పి.తిరుమలయ్య ఏఐటియుసి నాయకులు, రిక్షా వర్కర్స్ కార్మికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వెలిగండ్ల : దేశంలో కార్మిక చట్టాలను హరిస్తున్నారని సిఐటియు నాయకులు రావెళ్ల మాల కొండయ్య అన్నారు. సోమవారం మండలంలోని వెలిగండ్లలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినము, శ్రామిక వర్గ హక్కులను సాధించటం కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన చికాగో అమరవీరులకు మేడే 2023 సందర్భంగా సిఐటియు ముందుగా నివాళులర్పించింది, అంతేకాక ప్రపంచ వ్యాప్తంగా కార్మిక హక్కుల కోసం పోరాడుతూ ప్రాణాలర్పించిన కార్మికులందరికీ వర్గ దోపిడీ నుండి విముక్తి కోసం పోరాడిన వారందరికీ కూడా సిఐటియు శిరస్సు వహించి నివాళులర్పించింది. ఈ కార్యక్రమంలో నాని, మండల సిఐటియు అధ్యక్షులు కే ఎస్తేరమ్మ, కుకింగ్ సంఘం నాయకులు బుర్ర రత్తమ్మ, అంగన్వాడి యూనియన్ రాయల రమాదేవి, పాఠశాల ఆయా యూనియన్ కొటికల వరలక్ష్మి, భవన నిర్మాణ సంఘం నాయకులు పంతగాని నారాయణ పాల్గొన్నారు.

శ్రామిక శక్తి లేకపోతే ప్రగతే లేదు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఏ రంగంలోనైనా శ్రామిక శక్తి లేకపోతే ప్రగతేలేదని సిపిఐ మండల కార్యదర్శి సుంకర అంజిరెడ్డి అన్నారు. మండలంలోని మారెళ్ళ గ్రామంలో మట్టా శర భారెడ్డి సిపిఐ భవనం నందు సోమవారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ గౌరవ అధ్యక్షురాలు మట్టా మహాలక్ష్మమ్మ సిపిఐ జెండాను ఎగురవేశారు. సుంకర అంజి రెడ్డి మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం దశాబ్దాలపాటు రాజీలేని పోరాటాలను కొనసాగిస్తున్న పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మారళ్ళ గ్రామ శాఖ కార్యదర్శి ఎర్రిబోయిన కోటయ్య, సుంకర అంజిరెడ్డి, కొణిదెన రాధాకృష్ణ, సుంకర అంజిరెడ్డి, బుర్రి గోవిందరాజులు, సుంకర భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలి

విశాలాంధ్ర-టంగుటూరు : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ త్రిప్పి కొట్టాలని నియోజకవర్గ రైతు సంఘం నాయకులు కె వీరారెడ్డి అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మేడే వేడుకల సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ముకేశ్ అంబానీకి ప్రధాని అంబానీకి లాభం చేకూర్చే విధంగా పరిపాలన ఉందన్నారు. కొండేపి నియోజకవర్గం ఇంచార్జి వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వమైనా ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలని ఆటో కార్మికులకు అందరికీ ఉపయోగపడేలా ప్రభుత్వాలు ఉండాలన్నారు. రాజకీయాలకతీ తంగా ప్రజలకు సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అధ్యక్షుడు ప్రభాకర్, బాలకోటయ్య, ఎస్కే కాలేషా బేగ్, సిపిఐ నాయకులు, పంచాయతీ కార్మికులు, తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసే కార్మికులు పాల్గొన్నారు. ముందుగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో కార్మికుల జెండాను వి.మోజిస్ ఆవిష్కరించారు.

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక ఎస్ఎస్సీ కాలనీలో సోమవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎస్పిడి ఈ విజయలక్ష్మి ఏఈ ప్రసన్నకుమార్ హాజరయ్యారు ఏఐటియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి వెంకయ్య జెండాను ఆవిష్కరించి ఎగురవేశారు. వెంకయ్య మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం దశాబ్దాల పాటు రాజీలేని పోరాటం కొనసాగిస్తున్న పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. అసంఘటిత కార్మిక హక్కుల సాధనకు ఐక్యంగా ఉండి ఉద్యమించాలని అన్నారు. మేడే వర్ధిల్లాలి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అన్నారు. ఈ కార్యక్రమంలో యు కొండలు, బంగారయ్య, చంద్రశేఖర్, సుజానమ్మ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు అడుచ మళ్ళీ నరసింహులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేడే ప్రాధాన్యతను వివరించారు.

సమస్యల పరిష్కారమే అధికారుల పనితీరుకు నిదర్శనం

మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర - మార్కాపురం : మార్కాపురం స్పందన పిటిషన్లకు పరిష్కారమే అధికార యంత్రాంగ పనితీరుకు నిదర్శనమని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం మార్కాపురంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి స్పందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సిహెచ్. బాలమురళీకృష్ణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ స్పందనలో అర్జీ ఇస్తే తమ సమస్య పరిష్కారమవుతుందన్న విశ్వాసం ప్రజల్లో ఉందని అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి దిశా నిర్దేశంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికగా 'స్పందన' కార్యక్రమాన్ని అధికార యంత్రాంగం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వచ్చిన ప్రతి అర్జీకి ప్రాధాన్యం ఇచ్చి ఆయా సమస్యలను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా అన్ని నియోజకవర్గాలలో స్పందన కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు చెప్పారు. ఈ క్రమంలోనే ముందుగా మార్కాపురాన్ని ఎంపిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 310 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార చర్యలు తీసుకుంటా మన్నారు. దీనికోసం సబ్ కలెక్టర్ ను నియోజకవర్గ స్పెషల్ ఆఫీసరుగా నియమించినట్లు చెప్పారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా పిటిషన్లను పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సరళా వందనం, లోకేశ్వరరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూల సురేష్ తెలిపారు. సోమవారం ముందుగా చిన్న దోర్నాల గ్రామంలోని యల్లమ్మ దేవాలయంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రం అయినా దోర్నాలలో ఐసిడిఐసిటిసిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం దోర్నాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సచివాలయం పరిధిలో నిర్వహించారు. ముందుగా డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అన్ని వర్గాల నిరుపేదల అభివృద్ధి కోసమే మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాటు పడుతున్నారని తెలిపారు. ప్రతి గడపకు వెళ్లి మా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక మేడే

విశాలాంధ్ర-కనిగిరి : హక్కుల కోసం పోరాడిన కార్మికుల విజయ గీతిక... శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక మేడే అని ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సయ్యద్ యాసిన్ అన్నారు. సోమవారం కార్మికుల దినోత్సవం సందర్భంగా మునిసిపల్ కార్యాలయం వద్ద ఏఐటియుసి కనిగిరి నియోజకవర్గ అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు ఆధ్వర్యంలో యాసిన్ ఏఐటియుసి జెండాను ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కనిగిరి పురవీధుల్లో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. దర్శి చెంచయ్య భవన్ , భవన నిర్మాణ సంఘం, వాటర్ వర్కర్స్ యూనియన్, ఎలక్ట్రీషన్ వర్కర్స్ యూనియన్, టాక్సీ వర్కర్స్ యూనియన్, హాస్పిటల్స్ వర్కర్స్ యూనియన్, ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ తో పాటు వివిధ ట్రేడ్ యూనియన్ల అధ్యక్షులతో జెండాను ఆవిష్కరించారు. దర్శి చెంచయ్య భవన్ వద్ద జరిగిన బహిరంగ సభలో జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు వై రవీంద్రబాబు, బృంగి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రపంచ కార్మిక లోకం తమ భద్రత, జీవన ప్రమాణాలను పెంచుకొనే విధంగా, అత్యధిక పని గంటల విధానాన్ని తగ్గించాలని ,శ్రమ దోపిడీని నిలువరించాలని కోరుతూ, ఎందరో కార్మిక నాయకుల ప్రాణ త్యాగల అనంతరం ఎనిమిది గంటల పనివిధానాన్ని కార్మిక చట్టాలను ఆమోదింప చేసుకున్న రోజని తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీత, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, కనుమల్ల కృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ నాయకులు సుబ్బారావు, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ కోటయ్య, అశోక్, నాసర్, కిరణ్, కాసింసా, మస్తాన్, పవన్, సుబ్రహ్మణ్యం, సామెల్, రవి, ఐజాక్, ఐ.వెంకటేశ్వర్‌రెడ్డి, మీరావలి, వాటర్ వర్కర్స్ యూనియన్ వెంకటేశ్వర్లు, బుజ్జి, మాలి, అంజి,షరీఫ్, అంబ్రెల్లా, ఎం నాగమ్మ, దేవమ్మ, కే అంకాలమ్మ పాల్గొన్నారు.

కార్మికుల అండ ఎర్రజెండా : డి.శ్రీనివాస్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : కార్మికుల అండ కమ్యూనిస్ట్ పార్టీ ఎర్రజెండా అని సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి డి శ్రీనివాస్ అన్నారు. త్రిపురాంతకం మండలంలో సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండల కార్యదర్శి బాణాల రామయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దెవండ్ల శ్రీనివాస్ ముందుగా సిపిఐ కార్యాలయంలో మేడే జెండాను ఆవిష్కరించారు. తరువాత యన్ ఏఎస్ పి ఉద్యోగుల జెండాను అనంతరం బస్టాండ్ వద్దగల ఏఐటియుసి జెండాను ఎగుర వేశారు. అనంతరం సీపీఐ మహిళా నాయకురాలు లక్ష్మి రాజ్యం జన్మదిన వేడుకలు, మేడే పండుగ పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నరు. అనంతరం మెడపీ,గొలపల్లి తదితర గ్రామాలలో కూడా జండా వందన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమాలలో పట్టణ కార్యదర్శి కాసీం,లక్ష్మీరాజ్యం, తిరుమలయ్య, ఎన్నెస్పి నాయకులు శ్రీనివాస్, శ్రీను,సత్యనారయన,టైలర్ వర్కర్స యూనియన్ నాయకులు కోటీ,వెంకటరావు, శ్రీను ఎర్రా శాస్త్రి, సీనియర్ నాయకులు అభిమానులు కార్యాకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వాలు

విశాలాంధ్ర-పామూరు : ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే 137వ దినోత్సవం సందర్భంగా సోమవారం పామూరు పట్టణంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, ట్రాలీ వర్కర్స్ యూనియన్, సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్, అప్పి ఆటో వర్కర్స్ యూనియన్ జెండాలను ఎగురవేశారు. ఏఐటీయూసీ కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి పాలపర్తి మస్తాన్రావు మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వాలు కార్మికులను బానిసల కంటే హీనంగా చూస్తున్నందున కార్మికులు చైతన్యవంతులై అమెరికా దేశం చికాగో పట్టణంలో సుమారు లక్ష మంది కార్మికులు సమ్మె చేస్తుంటే పోలీస్ కాల్పులలో ఆరు మంది కార్మికులు చనిపోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ డి మౌలాలి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి వి సుబ్బారావు, సిపిఐ మండల కార్యదర్శి పి ప్రభాకర్, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు నరసింహారావు, వెంకటరెడ్డి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమణారెడ్డి, అబ్బిశెట్టి నాయకులు మోహన్‌రావు, ప్రసాద్, మహేష్ ఖాజావలి, ఆదిశేషు, నాగరాజు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల కేంద్రమైన సీఎస్‌పురంలో సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సీఎస్‌పురంలోని పోలీసుస్టేషన్ సమీపంలో ఉన్న సీపీఐ జెండాను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మోరుబోయిన మాలకొండయ్య ఆవిష్కరించారు. మండల సీపీఐ కార్యదర్శి ఎస్‌కెవై పెద్దమస్తాన్ మాట్లాడుతూ కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ జాయింట్ సెక్రటరీ ఎస్ రమేష్, సీపీఐ నాయకులు గువ్వల నరసింహులు, గిరిజన సంఘం నాయకులు ఆర్ గురవయ్య, ఆర్ నారాయణ, ఇండ్లా యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని సిపిఐ నాయకులు గుజ్జల బాలిరెడ్డి ఆధ్వర్యంలో కార్మిక సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మేడే శుభాకాంక్షలు తెలియజేసుకుని ఆనందోత్సవాల మధ్య అంతర్జాతీయ మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించారు.